# బాసుదేవుడి కథ

అంధాన భగవతిరావు

బాసుదేవుడు, చలం బియ్యేను పిలిచి, చిందులు తొక్కి, గంతులేసి కూకలేశాడు.

ఎక్కడ?

ఆఫీసులో — కాదు.

ఇంట్లో...!

సొంత పెళ్ళాం ముందు!!

"బోడి బియ్యే విడికావని(బాసుడు విడకలేదు. ప్రమోషన్ల మీద ఎగబాకాడు ) కాలరెత్తేస్తున్నావ్. కత్తిరించేస్తాను. జాగ్రత్త! ఒళ్ళు దగ్గరుంచుకుని పనిచేయి" అన్నాడు. అన్నాక పెళ్ళాం కేసి వోరగా చూశాడు.

పెళ్ళాం, మొగుడి ప్రతాపం చూసి మురిసి పోయింది.

బాసుడు మరి కాస్త పుంజుకున్నాడు. పుంజుకుని, "ఆఫ్టరాల్ ప్యూను వెధవ్వి. తోక ముడుచుకు పడుండక 'రూల్సు, రూల్సంటూ, ఎగిరెగిరి పడుతున్నావ్. కత్తిరించేస్తాను. జాగ్రత్త" అని మాటలు మీరా(టా)డు.

అసలు సంగతేమిటంటే...

మిస్టర్ చలం బియ్యే ఎవరి కాళ్ళు పట్టుకున్నా, ముడుపులు చెల్లించినా ఈపాడు ఆఫీసరు హోదాలో వుండేవాడే. ( అతని కా అర్హత వుంది కూడా. ఫస్టు క్లాసు బియ్యే డిగ్రీ తో పాటు, యూనివర్శిటీ వారిచ్చిన గోల్డ్ మెడల్ వుంది మరి. ) కాని అతనిలోని రచయిత అతని అభివృద్ధికి ఆటంకమయాడు. ఎవరి కాళ్ళూ పట్టుకోనివ్వలేదు. ముడుపులూ చెల్లించ నివ్వలేదు. 'ఆదర్శం ఆదర్శం' అంటూ చెవి నిల్లు కట్టుకుని పోరాడు. చలం చేత ఒక అరవంద కథలో మూడు నవలలు రాయించాడు. అయితే చలం రచయిత అని ఎవరికీ తెలీదు. కారణం — చలం కలం పేరు 'సిరంజీ!'

'ఉద్యోగం పురుష లక్షణం' అన్నారు (ఎవరు) గనక చలం ఎలాగో తంటాలు పడి స్వయం కృషితో ప్యూన్ జాబు సంపాదించుకో గలిగేడు.


బాగానే వుంది. చలం అదృష్టవంతుడనే అనాలి మరి.

ఎందుకంటే...?

ఇది ఇండియా! ( అవునండీ భారతదేశమే ఇంగ్లీషులో ఇండియా అంటారు. ఆంగ్లంలో మాత్రం ఐ..ఎన్..డి..ఐ..ఎ అంటార్లెండి. )

చలం ఫస్ట్ క్లాస్ బియ్యే. గోల్డ్ మెడలిస్ట్ కు ఆ జాబంటైనా దొరికినందుకు సంతోషిద్దాం ఏమంటారు? ఎక్కడైనా మనం కలుసుకుంటే పార్టీ చేసుకుందాం. మరిచి పోకండే.

ఇక బాసుడి గురించి కొద్దిగా ముచ్చటించుకుందామా! మామగారిప్పించిన గుమస్తా ఉద్యోగం నుండి అంచెలంచెలుగా ఎగబ్రాకి... మొత్తానికి శిఖరం చేరుకున్నాడు. ( బాసుడు తెలివైనవాడే నని అనుకుంటూరు. వాటూ పాటూ యూమయి కరుకుంటేనా?) శిఖరం చేరుకున్నందుకు మనం కూడా



సంతోషిద్దాం. అయితే బాసుదేవుడు మాత్రం 'గతంబు నెన్నడును మరిచి, తన క్రింది ఉద్యోగుల పట్ల యమ ధర్మరాజుగా కీర్తి ప్రతిష్టల నొందెను.'

ఇంట్లో నౌకరున్న వాడు లేకపోతే మన స్టేటస్ కే భంగకరమని పెళ్ళాం చెప్పిందే తడవుగా, ఆఫీసు ప్యూను కన్నయ్యను ఇంటికి ప్రమోటు జేసి అదే మూమెంటులో వచ్చిన చలాన్ని ఆఫీసు ప్యూనుగా వేసుకున్నాడు.

ఉత్తరాలు, దక్షిణాలు కోరకుండా చలానికి జాబ్ ఇవ్వటానికి చిదంబర రహస్యం లాంటి ఓ పరమ రహస్యం వుంది. అదేమిటంటే...

తను పియుస్యాసీని మూడుసార్లు కొండెక్కించినా... తన అదివు అజ్ఞాన్లో ఒక ఫస్ట్ క్లాస్ బియ్యే గోల్డ్ మెడలిస్టు అహ్హా..హ్హా...హా!

అయ్యో అదీ రహస్యం!

పాపం ఆ రహస్యం తెలీని అమాయక జీవులు కొందరు బాసుదేవుడి గారి ( యమ ) ధర్మబుద్ధిని కొనియాడుతూ చేతులెత్తి మరీ మొక్కారు. వెరీ గుడ్ మొక్కే వారిని మొక్కనివ్వండి. వాళ్ళ బతుకంతా మొక్కడం తోనే గడిచిపోతుంది. వాళ్ళు మొక్కుతూనే ఉంటారు.

సరే అసలు విషయానికి వద్దాం.

నోట్లో వేలు పెడితే చప్పరించడమే తప్పించి కొరకడం తెలీని కన్నయ్య పాతపడి మంచమెక్కాడు. సారీ... వాళ్ళింట్లో మంచం లేదు. కనక పడకేశాడు అందాం.

కన్నయ్య గైర్ హాజరయ్యే సరికి బాసు దేవుడింట్లో పనులన్నీ స్తంభించి పోయినయి.

'కిం కర్తవ్యం?' అంటూ వాపోయింది బాసు దేవుడి ముద్దుల పెళ్ళాం.

బాసుదేవుడు వెంటనే చలాన్ని తాత్కాలిక ఇంటి నౌకరుగా ప్రమోటు చేస్తూ ఆర్డరు జారీ చేశాడు.

'ఉద్యోగం పురుష లక్షణం.'

'యజమాని ఆజ్ఞ ( ప్రాణం పోయినా ) మీర రాదు!'

ఇటువంటి 'మాంచి... మాంచి' గొప్ప...గొప్ప సూక్తులు మన పెద్దలు ఏర్పరచి వెళ్ళి పోయారు.

అందుకనే కాబోలు చలం యజమాని ఆజ్ఞ మీర లేదు. ఆజ్ఞ మేరకు బాసుగారి బంగ్లాకు వెళ్ళాడు.

'నీ పేరేమిటి? చలమా! ...సరే... ఇలారా.. ఇదుగో... ముందట ఇల్లు ఊడ్చేయ్... అదుగో అక్కడ అంట్లున్నాయి తోమేయ్... ఈ చీర సర్ఫ్ లో ఉతికి ఆరవెయ్...పనులన్నీ తొరగా తెముల్చుకుని బాబుని.. పాపని... బడిలో వదిలి రా తరవాత...'

దొరసానమ్మ లిస్టు చదువుతూ తల పైకెత్తి చూసేసరికి అక్కడ చలం లేడు.

దొరసానమ్మ పాపం కంగుతింది. తిన్నాక మొగుడికి ఫోను చేసింది. ఇంకేముంది? బాసుడు అగ్గిమీద గుగ్గిలంలా మండిపోయాడు. మండి పోయి, తన పెళ్ళాన్ని అవమానించిన ఆ నికృష్ట మానవాధముడికి పెళ్ళాం ముందే 'బాగా బుద్ధి చెప్పి' తన ప్రిస్టేజీ నిలుపుకోవాలని నిశ్చయించుకున్నాడు... కుని చలాన్ని ఆఫీసు అయ్యాక ఇంటికి రమ్మని ఆర్డరిచ్చాడు.

సాయంత్రం ఆఫీసయ్యాక చలం దొరగారి ఇంటికి వెళ్ళాడు. దొరగారు దొరసానమ్మా సమేతులై బోర్నవిటా జుర్రుతున్నారు. చలం వాళ్ళ ముందు నిలుచున్నాడు. అతని వునికిని గమనించనట్టు దొరగారు తాపీగా బోర్నవిటా సేవించి, నింపాదిగా పైపులో పొగాకు కూర సాగారు.

ఒకటి... రెండు... మూడు.. పదిహేను నిమిషాలు గడిచాయి. కాళ్ళు పీకాయి చలానికి. ఇక లాభం లేదని "సార్— ఎందుకో రమ్మన్నారట" అన్నాడు.

బాసుదేవుడు, దేవిగారితో టాక్ చేస్తూ చలం మాటల్ని లక్ష్యపెట్టలేదు.

పట్టు వదలని విక్రమార్కుడిలా, ఒకటో సారి... రెండోసారి... మూడోసారి.. ప్రయత్నం చేశాక గాని చలం నోటి నుండి వెలువడిన శబ్ద



ఫోటో:— శివశంకరయ్య

తరంగాలు బాసుడి కర్ణపుటాలకు సోకలేదు. సోకిన తరవాత బాసుదేవుడు చలం కేసి విసుగ్గా చూసి—

'ఆఁ వచ్చావా? ఏమిటోయ్ అమ్మగారు చెప్పిన పని చేయక, వెళ్ళిపోయావట. ఏమిటి సంగతి' అంటూ గుర్రుమన్నాడు.

"క్షమించండి. నౌకరు కూడా చేయలేని పనులు నే నెలా చేస్తాను?"

"ఆహాఁ కొత్తగా వింటున్నాను. ఏం కన్నయ్య చేసేవాడు కాదూ? వాడికంటే నువ్వేం పొడిచావని రేపటి నుండి అమ్మగారు చెప్పేదంతా బుద్ధిగా చెయ్."

"సారీ సర్. నేను ఆఫీసు ప్యూన్ని కాని మీ ఇంటి నవుఖర్ని కాను. నేనేమీ చేయలేను."

అదుగో సార్! అప్పుడే... చలం ఆ మాటలు అన్నప్పుడే బాస్ గారికి అరికాలి మంట నెత్తి కెక్కింది. తారాజువ్వలా లేచాడు. లేచి—

"ఆఫ్టరాల్ బోడి బియ్యే గాడివి— ప్యూను వెధవ్వి— నా కెదురు చెపుతావా? నువ్వు నా కో లెక్కా? జాగ్రత్త కత్తిరించేస్తాన్. నా సంగతి తెలుసా?" అంటూ మాటలు మీరాడు.

చలానికి కూడా గుండెలో పెట్రోలు పోసి అగ్గి పుల్ల గీసి నట్టయింది. పిడికిలి బిగించి ముందుకు అడుగు వేశాడు. వేసి —

"మై డియర్ బాస్! నేను నీ కింది ఉద్యోగిని. కాని నీ బానిసను కాను. నువ్వేదో ఇంద్ర పదవి ఏలుతున్నట్టు ఫీలవుతున్నట్టున్నావు. కాస్త తమాయించుకో. ఆ కత్తిరించేది ఏదో నీ కున్న మూరెడు, మీ ఆవిడకున్న బారెడు, మీ పిల్లల కున్న జానెడు కత్తిరించుకుని ఉబలాటం తీర్చుకో. బయటి వాడికి కత్తిరిస్తే తాట వదులుస్తాడు. బి కేర్ ఫుల్" అన్నాడు ఆవేశంగా.

బాస్ మొహం నల్లబడింది. ఎన్ని మాటలన్నాడు పుండాకోర్ వెధవ! "ఏమిట్రా పేలుతున్నావ్" అంటూ బాస్ లేవబోయాడు.

చలం మరో అడుగు ముందుకు వేసి, "డోంట్ మూవ్ బ్లడీ. కదిలావా కళ్ళల్లో పొడిచేస్తాన్" అంటూ అరిచాడు.

బాసుడు అదిరిపోయాడు. కదల లేదు.

"చూడు... చూడు... రేపే పాటికి నిన్నేం చేస్తానో" వగరుస్తూ అన్నాడు బాసుడు.

"షటప్. అనవసరంగా మాట్లాడి ఎనర్జీ వేస్టు చేసుకోకు. నువు కాదు —నిన్ను పుట్టించిన ఆ జేజెమ్మ కూడా నన్నేంచేయలేదు. గుడ్ బై" అంటూ జేబులో ఉన్న రాజీనామా కాగితం బాస్ మొహాన కొట్టి, చకచక బయటికి వెళ్ళి పోయాడు చలం.

పాపం బాసుదేవుడి మొహం చూడబుల్ గా లేదు. అందుకే దొరసానమ్మ నెమ్మదిగా ఇంట్లోకి జారుకుంది. మనము కూడా పోదాం.

* * * *

అంతా విన్న కన్నయ్య అడిగాడు— 'ఉద్యోగం మానుకున్నావు. మరెప్పుడెలాగ గడుస్తది బాబూ?' అని.

చలం నవ్వాడు. "పర్లేదు కన్నయ్యా. ఎందరున్నారని— నేనూ, మా అమ్మేగా? ఆ బానిస బతుకు బదులు, నాలుగు ట్యూషన్లు చెప్పుకుని గంజినీళ్ళు తాగుతూ ఎలాగో గడిపేయొచ్చు" అన్నాడు.

"అవును బాబూ! నువ్వయితే చదూకున్నోడివి కాబట్టి ఎలాగో ప్రయివేట్లు చెప్పుకునో, ఇంకెలాగో బతికేస్తవు. కాని బాబూ మాలాటోళ్ళం, అక్షరం ముక్క తెలీనోళ్ళం ఈ బురదలో కూరుకు పోవలసిందే కదా బాబూ? మాకు విముక్తి మరి లేదు బాబూ. మా బతుకు లిలా తెల్లారిపోవలసిందే" అన్నాడు కన్నయ్య.

చలం ఆలోచనలో పడ్డాడు.

అవును నిజమే. ఏటిలో ఎందరు ఎదురీద గలుగుతున్నారు. నూటికి ఒక్కడు కూడా లేడు! ప్రాణ భయంతో అందరూ ఆ ప్రవాహంలో పడి కొట్టుకు పోతున్నవారే.

"కన్నయ్యా! నువ్వూ, నేనూ, మనలాంటి అందరూ చేతులు కలిపి, ప్రవహించే ఏటికి ఆనకట్ట వేయాలి. అప్పుడే మన బతుకులు బాగుపడతవి" అన్నాడు చలం. ✱